విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
శనివారం 30, డిసెంబరు 2023 4పేజీలు



ఈవీఎం గోడౌన్‌లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక ఆర్డీఓ కార్యాలయావరణలో ఉన్న ఈవీఎం,వివి పేట్ల గోడౌన్లను పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ఎం హరి నారాయణన్ శుక్రవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మూడు గోడౌన్ లలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు తీయించి పరిశీలించారు. కొద్ది నెలల్లో ఎన్నికలు రానున్నదృష్ట్యా గోడౌన్లనుపరిశుభ్రంగా ఉంచాలని గోడౌన్ల వద్ద భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో వైయస్సార్సీపి ప్రతినిధి మురళీధర్ రెడ్డి, టిడిపి ప్రతినిధి రసూల్, బిజెపి ప్రతినిధి శ్రీనివాస్, బీఎస్పీ ప్రతినిధి శ్రీరామ్,నెల్లూరు ఆర్డీవో మలోల, తాసిల్దార్ నిర్మలానంద్ బాబా , ఎలక్షన్ డిటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - కావలి : మున్సిపల్ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కావలి పట్టణంలో నాలుగవ రోజుకు చేరింది. ఇందులో భాగంగా వినూత్నంగా మెడకు ఉరితాడులు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు పి. తిరుపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు కార్మికుల పర్మినెంట్, డైలీ కార్మికులను ఔట్సోర్సింగ్ లో చేర్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ విధానం ఇంకా మరికొన్ని డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈ సమ్మె చేపట్టారని, ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీని కూడా అమలు చేయకపోవడం కార్మికులను మోసగించడమేనన్నారు. ఈ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్నదని అన్ని సంఘాలు కార్మికులు రోడ్డెక్కి పోరాటాలు చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. ఈ ప్రభుత్వం ఇలాగే ఉంటే ప్రజలు, కార్మికులు త్వరలో తగిన బుద్ధి చెబుతారన్నారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు పసుపులేటి పెంచలయ్య, యూనియన్ నాయకులు, తురక సీనయ్య, ఒంగోలు రమేష్, బిడుదల మహేష్, కే. బాబు, ఎన్. క్రాంతి, ఎం పోలయ్య, అప్పాటి జ్యోతి, సునీత, వెంకమ్మ, మాలక్ష్మమ్మ, చిన్నమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

సౌత్ రాజుపాలెంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఆదాల

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఇచ్చిన మాటకు కట్టుబడిఉండే జగన్ కు మద్దత్తు ఇవ్వండిఅబద్ధాలు, మోసపూరిత హామీలు ఇచ్చే చంద్రబాబునుప్రజలునమ్మవద్దుఅని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు నెల్లూరు రూరల్ లో ఐదు ఆరు నెలల్లోని 150 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎంపీ ఆదాల అన్నారు. అలాగే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తులకు ప్రజలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరిగిందని ఆదాల తెలిపారు.చంద్రబాబునాయుడు14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఆయన ఇచ్చిన హామీలలో సగం కూడా నెరవేర్చలేదని ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అబద్ధాలు, మోసపూరిత మాటలతో ముందుకు వస్తున్న చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మవద్దని సూచించారు. నెల్లూరు నియోజకవర్గంలోని 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో శుక్రవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పొట్లూరు స్రవంతి, మాజీల డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డిలతో కలిసి పలు అభివృద్ధి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. గడిచిన ఐదారు నెలల సమయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి రూ. 150 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని, రానున్న రెండు మూడు నెలల కాలంలో అవసరం ఉన్న మేరకు అదనపు నిధులను కూడా మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరుగుతుందని ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ఫలాలు మధ్యవర్తులు లేకుండానేరుగాఖాతాల్లోకి జమయ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణమ్మ, మేయర్ స్రవంతి, డిసిసి మాజీ చైర్మన్ ఆనం, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి, ఏయంసీ చైర్మన్ పేర్నాటి12వ డివిజన్ వైఎస్ఆర్పి నాయకులు పొట్లూరు జయవర్ధన్, అబ్బయ్య, రవి, ఇంతియాజ్, కుమార్, బండ్ల, ప్రసాద్, ఎస్.కె రఫీ, రాజయ్య, దారాభాస్కర్, రఘురామయ్య,లేబూరు పరమేశ్వరరెడ్డి, చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కో అప్షన్ సభ్యులు నూనె మల్లిఖర్జున్ యాదవ్, సయ్యద్ మొబీనా, జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, సీహెచ్ హరిబాబు యాదవ్, వేలూరు శివసునీల్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, సీహెచ్ సూరిబాబు, కొండేటి నరసింహారావు, మైపాడు అల్లాబక్షు, వై. శ్రీనివాలురెడ్డి, పఠాన్ అస్లాం, కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలనను తరిమి కొట్టండి: బొల్లినేని

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను తరిమికొట్టాలని మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు ప్రజలకు పిలుపునిచ్చారు శుక్రవారం పట్టణంలో సినిమా హాల్ సెంటర్ మంగళకట్ట శివాలయం పెద్ద పేర్లచాడి ప్రాంతాలలో ప్రజా దీవెన యాత్ర జరిగింది ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి అన్ని వర్గాల ప్రజలు అదోపాతాళానికి చేరుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు మచ్చుకైన చేపట్టడం లేదని అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వ పాలనను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును మరో మారు ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అమరావతి పూర్తిస్థాయిలో నిర్మించే సత్తా తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంచారు. ఇదే క్రమంలో శ్రీనగర్ కాలనీలో వర్క్ ఇన్స్పెక్టర్ హర్ష నూతనంగా నిర్మిస్తున్న గృహానికి ప్రభుత్వ సిమెంట్ వాడుతున్నారని ఆరోపణలు చేయగా ఇంటిని పరిశీలించారు అక్రమంగా నిలువ ఉంచిన సిమెంట్ బస్తాలను నిలువలను గుర్తించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు అక్రమాలకు పాలుపడ్డ వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతబోయిన బయన్న మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నటి వెంకటరెడ్డి మైనార్టీ నాయకులు షేక్ రియాజ్ ఎస్సీ సెల్ నాయకులు మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

టిడ్కో గృహాలను త్వరితగతిన అందజేయండి

- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎ.పి.టిడ్కో (జిం3) గృహాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు కార్పొరేషన్ కార్యాలయంలోని ఏ. పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఏ.పి టిడ్కో గృహములకు సంభందించి పురోగతిని ఇంజనీరింగ్, హౌసింగ్ విభాగం అధికారులతో కమిషనర్ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలను త్వరితగతిన ప్రారంభించడానికి సంసిద్ధం చేయాలని ఆదేశించారు. టిడ్కో గృహాల్లో అన్ని మౌలిక వసతులను కల్పించి, లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిడ్కో గృహ సముదాయాలకు అవసరమైన రోడ్లు, మంచినీరు, విద్యుత్, డ్రైను కాలువలు, వీధి దీపాలు, పచ్చదనం, రవాణా సౌకర్యాలు, ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు, ఇంటిలోపల వైరింగ్ లు, ట్రాన్స్ఫార్మర్, మురుగు నీటి శుద్ధి కేంద్రానికి డ్రైను నీటి పైపులైన్ అనుసంధానం తదితర మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో టిడ్కో ఎస్.ఈ.సైమన్ రావు ఈఈ. ఉమాశంకర్ శాస్త్రి మెప్మా పి.డీ.రవీంద్ర, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ రామ సుబ్బారావు, ఎల్‌డిఎం.ప్రసాద్, సి . ఎం.ఎం.పెంచలయ్య, జరీనా నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్ఈ సంపత్ కుమార్, ఈఈ సంజయ్, ప్రసాద్ హౌసింగ్ విభాగము సిద్ధిక్ , సందీప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్దేశ్యపూర్వకంగానే గిరిజన మహిళ

ఇంటిని తొలగించడం అన్యాయం

ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ఆత్మకూర్ నగరం లో రివర్స్ కాలనీ నందు గత 20 సంవత్సరములుగా నన్ను మస్తానమ్మ అనే గిరిజన వృద్ధురాలు ఇల్లు కట్టుకొని ఇంకొంత ఇంటికి పునాదులు వేసుకొని తగిన ఆర్థిక స్తోమత లేక అలాగే ఉండుట వలన ఈరోజు స్థానిక వైసిపి నాయకుడైన కేకే రెడ్డి ఆ స్థలంపై కన్నేసి ఆమె కుమారుడైన నల్లి సురేష్ తో నాకు ఆ స్థలం కావాలని ఇవ్వాలని కొంత కాలం నుండి హుకుం జారీ చేస్తూ బెదిరిస్తూ ఉండి ఆ స్థలం కేకే రెడ్డికి రాసందున ఉద్దేశపూర్వకంగా స్థానిక ఎంఆర్ఓ ఇరిగేషన్ పోలీసు బృందాలతో తొలగించడం జరిగినది అయితే స్థానిక అధికారులకి ఎంత నచ్చచెప్పినా వినకుండా ఈ స్థలం ఇరిగేషన్ వారిదని ఇంచుమించు 60 70 ఇండ్లు ఇందులో నిర్మించుకొని ఉన్నారని అలా చేయడం చట్ట విరుద్ధమని అందుకే తొలగిస్తున్నామని చెప్పగా అయితే సర్వేనెంబర్ మొట్టమొదట ఎక్కడ మొదలైందో అక్కడ నుంచి ఆక్రమణలు తొలగించాలని ఎంత చెప్పినా వినకుండా కావాలని ఉద్దేశపూర్వకంగా మన గిరిజన మహిళ ఇంటిని పిల్లర్స్ ని తొలగించడం చాలా అన్యాయమని దీనిని మే తీవ్రంగా ఖండించగా ఆ ఇంటి వరకు ఆపడం జరిగింది. అయితే విషయాన్ని జిల్లా కలెక్టర్ కి అలాగే జిల్లా న్యాయస్థానానికి అలాగే ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బివిఎల్ శేఖర్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు చౌటూరు శ్రీనివాసులు, ఆత్మకూరు నియోజకవర్గం కన్వీనర్ కొమరగిరి రమణమ్మ, జిల్లా కమిటీ సభ్యులు నల్లి సురేష్, మరి కొంత మంది స్థానికులు పాల్గొన్నారు.

ఉపాధి మహిళామేట్లకు శిక్షణ

విశాలాంధ్ర-లింగసముద్రం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మండల పరిధిలోని ఉపాధి మహిళా మెట్లకు కొలతలు ఇతర అంశాల గురించి ఏపీవో సమీర్ భాష ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మహిళలకు సంపూర్ణ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఈసి చిన్న కోటయ్య బి ఎఫ్టి జక్రయ్య టిఏలు శ్రీకాంత్ రాఘవ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన నేదురుమల్లి

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేసిన తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు మరియు వేంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, రాపూరు పంచాయతీలోని బిట్ 3 సచివాలయం నూతన భవనం శుక్రవారం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాపూరులోని పాఠశాలలో, గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న పిల్లలకు రెండవ విడత ట్యాబ్‌లు పంపిణీ చెసారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల ప్రముఖులు మండల ఏఎంసి మాజీ చెర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి, రాపూరు మండల వ్యవసాయ సలహా మండలిచెర్మన్, ప్రముఖ పుణ్యక్షే త్రమైన పెంచలకోన దేవస్థాన మాజీ పాలకవర్గ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, శ్రీకిరెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, మండల వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచలరెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ అప్పాజీ, రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ, మండలనాయకులు మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, జిలాని బాషా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానంతోనే భవిష్యత్తు

విశాలాంధ్ర-ముత్తుకూరు: విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పంటపాలెం గ్రామ సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ పరిధి మండల ప్రజా పరిషత్ పూర్వోన్నత పాఠశాలలో ట్రిబుల్ ఎఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పాలకవర్గం సూచన మేరకు పంటపాలెం ప్రాథమికోన్నత పాఠశాలకు అవసరమైన రెండు కంప్యూటర్ల తో పాటు ఆయా సామాగ్రిని సిఎస్ఆర్ నిధులతో సమకూర్చారు. సర్పంచ్ అలపాక సమక్షంలో కంప్యూటర్ సామాగ్రిని స్కూలు ప్రధానోపాధ్యాయులు కృష్ణప్రసాద్‌కు అప్పగించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ ఆలపాక మాట్లాడారు. పరిశ్రమల యాజమాన్యాలు విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తున్నాయని ప్రశంసించారు. కంప్యూటర్ పరికరాలు ద్వారా విద్యాపరమైన పనులు సులభతరంగా చేసుకోవచ్చని సర్పంచ్ అన్నారు. అదేవిధంగా జెమిని ఆయిల్ ఫ్యాక్టరీ ద్వారా త్వరలోనే స్కూల్ ప్రాంగణంలో అదనపు భవన నిర్మాణం జరుగుతుందన్నారు. దీంతోపాటు సైన్స్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. సర్పంచ్ హామీ పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రావి విజయ్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం, ఫ్యాక్టరీ అధికారి సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్



విశాలాంధ్ర-కందుకూరు రూరల్: మండలంలోని పలుకూరు గ్రామంలో పలుకూరు నుండి పంట వారి పాలెం వెళ్లే దారిలో సైడ్ కాలువ లేకపోవడంతో కాలనీవాసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా సమస్య మాత్రం పట్టించుకున్న వారే కరువయ్యారు. అటువంటి సందర్భంలో సర్పంచ్ గా ఎన్నికైన వీరమల్లు శ్రీను పట్టుదలతో ప్రతి సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఒకప్పుడు ఆ రహదారి కూడా గుంతలమయం గా ఉండేదని సర్పంచ్ వీరమల్లు శ్రీను రోడ్డును సక్రమంగా చేశారని దాంతోపాటు ఒక పక్క సైడు కాలువ కూడా నిర్మాణం చేపట్టారని అయినా వర్షం కురిస్తే మరోపక్క సైడ్ కాలువ లేకపోవడంతో అనేక ఇబ్బందులకు ఎదుర్కొన్నామని, ఇంత కాలానికి సైడ్ కాలువ సమస్య తీరిందని మా సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి కి, సర్పంచ్ వీరమల్లు శ్రీనుకు, స్థానిక నాయకులకు ప్రజలు అభినందనలు తెలిపారు. సర్పంచ్ వీరమల్లు శ్రీను మాట్లాడుతూ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అండదండలతో, ప్రజల సహకారంతో, స్థానిక నాయకుల ప్రోత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతున్నానని అన్నారు.

వేధింపులను నిరసిస్తూ ఐటీడీఏ ఎదుట దీక్షలు

-యానాదుల సంక్షేమ సంఘం నాయకురాలు ఉషా వెల్లడి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ యానాదుల పై వేధింపులను నిరసిస్తూ స్థానిక ఐటిడిఏ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలను జనవరి మొదటి వారంలో నిర్వహించనున్నట్లు, యానాదుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు చెంబేటి ఉష తెలిపారు. వేధింపులను ఆపాలంటూ ఐటీడీఏ ఏపీవోకు వినతి పత్రం అందజేసినట్లు ఆమె శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ తమ యానాదుల సంక్షేమ సంఘం మహిళా విభాగం నిరసన కార్యక్రమాలు తలపెట్టాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. నెల్లూరు ఐటీడీఏ పీవో యానాదులపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. యానాదుల సమస్యలపై ప్రశ్నించిన తమ సంక్షేమ సంఘం మహిళా నాయకులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఐటీడీఏలో పని చేస్తున్న యానాది ఉద్యోగులపై వేధింపులకు పలువురు అధికారులు పాల్పడుతున్నారని తెలిపారు. ఆ వేధింపులు భరించలేక ఇద్దరు ఉద్యోగులు రాజీనామా చేశారని తెలిపారు. వేధింపులు భరించలేక మరి కొందరు రాజీనామా యోచనలో ఉన్నారని తెలిపారు. తమ యానాదులు అనేక సమస్యలతో అల్లాడుతున్నారని తెలిపారు. నెలలో 20 రోజులు ఫీల్డ్ లో ఉండాల్సిన ఐటీడీఏ అధికారులు ఒక్క రోజు కూడా కాలనీలకు వెళ్లడం లేదని తెలిపారు. వీటన్నింటిపై తాము ఐటీడీఏ ఏపీఓకు ఫిర్యాదు చేసామని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో మహిళా నగర అధ్యక్షురాలు కల్లూరు వరలక్ష్మి, మల్లిక ప్రభావతి, తిరుమలశెట్టి సంపూర్ణమ్మ, మల్లిక రాములమ్మ, గడ్డం సుజాత, టి సునీత, ఎం అంకమ్మ, తిరుమలశెట్టి వెంకటరమణమ్మ, కానూరు వెంకటలక్ష్మి, తిరుమలశెట్టి సుగుణమ్మ ఉన్నారని తెలిపారు.

వైసిపి తెదేపా కార్యకర్తల చూపులాట

ఇరుపాటిల కార్యకర్తలను చదరగొట్టిన స్థానిక పోలీసులు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మధ్య శుక్రవారం సాయంత్రం తోపులాట జరిగింది వివరాల మేరకు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లు హర్ష స్థానికంగా శ్రీనగర్ కాలనీలో నూతనంగా గృహ నిర్మాణం చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా దీవెన యాత్ర జరుగుతున్న సందర్భంగా కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు గవర్నమెంట్ సిమెంటో ఇంటిని నిర్మిస్తున్నారని చెప్పగా స్థానిక తెలుగుదేశం నాయకులు మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకట్ రెడ్డి కార్యకర్తలతో కలిసి పరిశీలించారు అనంతరం స్థానిక హౌసింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలుసుకున్న వర్క్ ఇన్స్పెక్టర్ కలిసి వివరించేందుకు వెళ్లగా మన్నేటి వెంకటరెడ్డి కలగచేసుకుని ఇక్కడ నీకేం పని అని వావివాదాన్ని దిగడంతో నాయకులు సతి చెప్పడంతో శాంతించిన ఇరువర్గాలు స్థానిక బస్టాండ్ వైసిపి మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి వర్గం తెలుగుదేశం పార్టీ మనిటి వెంకటరెడ్డి వర్గం బస్టాండ్ సెంటర్లు టీ తాగుతుండగా హర్ష సతీమణి సుజాత మర్రిపాడు మండలం కంప సముద్రంలో అంగన్వాడి కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్నారు విధులు ముగించుకొని ఉదయగిరి బస్టాండ్ చేరుకొని సుజాత మన్నటి వెంకటరెడ్డిని మేము ఎవరూ లేనప్పుడు మా ఇంటిలోకి ఎందుకు ప్రవేశించారని ప్రశ్నించడంతో హీరో వర్గాల మధ్య తోపులాట జరిగింది కొందరికి స్వల్ప గాయాలు అయినాయి స్థానిక సీఐ వి గిరిబాబు ఎస్సై ఇంద్రసేనారెడ్డి సమాచారం అందుకోవడంతో హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని ఇరువర్గాలను చదరగొట్టారు సమోదు చేసి విచారణ చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు

జనసేన సభ్యుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-జలదంకి: మండలంలోని జమ్మలపాలెం లో జనసేన క్రియాశీల సభ్యులు అబ్దుల్లా ఇటీవల మృతి చెందారు. ఉదయగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మలపల్లి రామచైతన్య, తోట మురళి, రఘు, అరవింద్, సురేంద్ర, వేణు తదితులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి పంచాయతీ పరిధిలోని నెహ్రూ నగర్ గిరిజన కాలనీలో ఈనెల 25న విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పొట్లూరు నాగరాజు కి చెందిన పూరిగుడిసె దగ్ధమైంది. ఈ విషయం జనసేన ఉదయగిరి నియోజకవర్గం కొట్టె వెంకటేశ్వర్లకు నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య తదితరులు తెలియ జేశారు. సమన్వయకర్త ఆదేశాలతో శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట మురళిలతో కలిసి నిమ్మలపల్లి రామచైతన్య బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా రామచైతన్య మాట్లాడుతూ బాధిత కుటుంబం తరపున నెల్లూరు కలెక్టరేట్ లో జరిగే స్పందన కార్యక్రమం లో కలెక్టర్ వారికి వినతి పత్రం అందజేసి ప్రభుత్వం నుంచి తక్షణ సహాయం అందేలా చూస్తామన్నారు. పార్టీ తరపున కొంత సహాయం అందిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలం ఉపాధ్యక్షులు తొట్టెంపూడి రఘు, మండలం కార్యవర్గ సభ్యులు అరవింద్, వేణు, సురేంద్ర పాల్గొన్నారు.

పెంచలకోనలో గోదాఅమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండలం లోని పెంచలకోన క్షే త్రం లో వెలసి యున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు శుక్రవా రం ధనుర్మాసంలో భాగంగా ఉదయం గం.9.00 లకుశ్రీ గోదా అమ్మవారికి విశేష పూజ, క్షేత్రో త్సవం ప్రధానఅర్చకులు , వే దపండితుల మంత్రోచ్చారణ ల తో అత్యంత వైభవముగా ని ర్వహించడం జరిగింది ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి కోవూ రు జనార్ధన్ రెడ్డి భక్తులకు ఏ టువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించారు.

అంగన్వాడిల సమ్మెకు మద్దతుగా

సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: గత 18 రోజులుగా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,గ్రాట్యుటీ ఇవ్వాలని,ఇతర డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతుగా నేడు30న మధ్యాహ్నం 2 గంటలకు వలేటివారిపాలెం మండల కేంద్రంలోని పంచాయతీ ఆఫీస్ నుండి తహసిల్దార్ ఆఫీస్ వరకు ప్రదర్శన, బస్టాండ్ సెంటర్ లో మానవహారం జరుగుతుందని సిఐటియు వలేటివారిపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు ఆర్. సరస్వతి, సాదు చెన్నకేశవులు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) వలేటివారిపాలెం మండల లీడర్ ఎం జయలక్ష్మి, తెలిపారు. అంగన్వాడీల ఆందోళనకు మద్దతుగా అన్ని ప్రజాసంఘాలు,ఉపాధ్యాయ సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులందరూ పాల్గొని అంగన్వాడీల ఆందోళనకు మద్దతు తెలపాలని, ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు.

రాజధాని లేని రాష్ట్రంలో మనం ఉన్నాం: ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో బాబుషూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమంలో 20వ వార్డులోని పోస్టాఫీస్ సెంటర్, పార్కురోడ్డు, నందావారి వీధి ప్రాంతాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ, మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంచిన పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుపార్టీ నేతలు దొంగచేతికి తాళాలు అప్పగించడమే గతంలో చేసిన పెద్దతప్పు. దాని ఫలితంగానే రాష్ట్రం అధోగతి పాలైంది. రాజధాని ఏది అంటే చెప్పలేని దుస్థితిలో ఉన్నాం. అభివృద్ధి లేదు, అప్పులు 10 లక్షల కోట్లకు చేరాయి. బిడ్డల భవిష్యత్తు చీకటిమయం చేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి.వైసీపీ ప్రభుత్వంలో కందుకూరులో అభివృద్ధి అన్న మాటే లేదు. అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి. కందుకూరుకు పాతిక కోట్లు ఇస్తానని జగన్మోహన్ రెడ్డి ప్రకటించి ఏడాదిన్నర కావస్తోంది. వాటిలో ఎన్ని కోట్లు విడుదల చేయించారని అడిగితే ఎమ్మెల్యే నోరు విప్పడం లేదు. మాయ మాటలు చెప్పి మోసం చేయడంలో అక్కడ జగన్మోహన్ రెడ్డి, ఇక్కడ మహీధర్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే గత తెలుగుదేశం ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకే బాగా తెలుసు. రాష్ట్రం విడిపోయిన పరిస్థితుల్లో ప్రజలు, అధికారులకు కష్టం కలగకుండా చూసుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి అనుభవం మనకు కావాలి. సంపద సృష్టించడంలో ఆయన ముందు చూపే వేరు ఈసారి ప్రజల పార్టీకి, దొంగ పార్టీకి యుద్ధం జరగబోతోంది. మరోసారి మోసపోకుండా, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో ఓటు వేయండి. కందుకూరు నియోజకవర్గంను తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడంతో మొదలు పెట్టి, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత నాది. ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచు నారాయణ, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనవరి రెండో తేదీలోగా ప్రభుత్వం దిగి రాకపోతే

ఉద్యమం మరింత ఉధృతం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జనవరి రెండు లోగా అంగన్వాడి మున్సిపల్ సర్వ శిక్ష అభియాన్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉధృతం అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించినా కార్మిక సంఘాలు అంగన్వాడి, మున్సిపల్ కార్మికుల, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించేంతవరకు రాజీలేని పోరాటం చేస్తాం అని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు, శనివారం నెల్లూరు నగరంలోని వైఎంసిఏ మైదానం నుండి వేలాదిమంది అంగన్వాడి మున్సిపల్ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్‌టియు, ఏఐఎఫ్టియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం లకు చెందిన పలువురు నాయకుల ఆధ్వర్యంలో ప్రదర్శనకు బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శంకర్ కిషోర్, కే ఆంజనేయులు, ముక్తియార్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ షేక్ షాన్వాస్ అఖిలపక్ష రైతు సంఘం నాయకులు గంగపట్నం రమణయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా సిఐటియు నాయకులు ప్రసాద్, అజయ్ కుమార్, నాగేశ్వరరావు, రెహనా బేగం చంద్ర రాజగోపాల్, మూలే వెంగయ్య, పుల్లయ్య నాగేష్, ఐఎఫ్‌టియు నాయకులు రాంబాబు, ఏఐఎఫ్‌టియు నాయకులు యానాదయ్య, శరవన్ కుమార్ . లతోపాటు అత్యధిక సంఖ్యలో అంగన్వాడి మున్సిపల్ కార్మికులు మహిళలు పాల్గొనడం జరిగింది.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ :ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ స్వర్ణకార సంక్షేమ సంఘం 2024 నూతన క్యాలెండర్ ను విడుదల చేశారు. నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించి విడుదల చేశారు. నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు ఉమామహేష్, నవాబుపేట శ్రీకృష్ణ ధర్మరాజు దేవస్థానం పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మద్దూరు సుబ్బారావు, అగ్నికుల క్షత్రియ స్వర్ణకార సంక్షేమ సంఘ అధ్యక్షులు, నెల్లూరు మూలపేట శ్రీకృష్ణ ధర్మరాజు దేవస్థానం చైర్మన్ చిత్తాతూరు రామకృష్ణ, సంఘం ప్రధాన కార్యదర్శి వేలూరు ప్రసాద్, ఉపాధ్యక్షులు, శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం కమిటీ మెంబర్ సదా గోపి, సభ్యులు దండు మునికృష్ణ, పట్నం విజయ్ కుమార్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీల వినూత్న నిరసన

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 18వ రోజుకు చేరుకోవడంతో శుక్రవారం కావలి పట్టణంలోని అంగన్వాడీలు ఆకలికి అలమటిస్తున్నామంటూ తెలియజేస్తూ ఆకులు తింటూ నిరసన తెలిపారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీల రిలే నిరాహారదీక్షలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆ యూనియన్ అధ్యక్షులు రఘురావమ్మ ప్రారంభించారు. అనంతరం ఆకులు తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ 18 రోజులుగా అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కొరకు మహిళలు రోడ్లెక్కి పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై. కృష్ణమోహన్, నాయకులు పి. తిరుపాలు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘురావమ్మ, సుభాషిని, పెంచలమ్మ, పి. బాలమ్మ, ఏ. జయంతి కుమారి, వై. సావిత్రి, పి. విజయలక్ష్మి, కే రాజేశ్వరి, జి. సుభాషిణి, పి. అనూష, ఆర్. కృష్ణవేణి, టి. వాణి, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి జగనన్న పెద్దపీట : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు : భావితరాల భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, ప్రతి సంవత్సరం ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ అందచేస్తున్న జగనన్న విద్యాదీవెనతో అండగా నిలుస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జూలై- సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి 8,09,039 విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ రూ.584 కోట్లును విడుదల చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికంలోనే చెల్లిస్తున్నారని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో జగనన్న విద్యాదీవెన పథకం కింద 4647 మంది విద్యార్థులకు రూ.3,44.38,232ల నగదును అందచేశారని, అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యారంగంలో సంస్కరణల కోసం వేలాది కోట్లు ఖర్చు చేశారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నియోజకవర్గ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. నియోజకవర్గంలోని విద్యార్థులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని, బంగారు భవితకు విద్యా ఒక్కటే మార్గమని, ప్రతి ఒక్కరూ విద్యలో అత్యుత్తమంగా రాణించి జగనన్న సంకల్పం, తల్లిదండ్రుల కష్టానికి సార్థకత చేకూర్చాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సమాజ మార్పులో మహిళల పాత్ర కీలకం:అబ్దుల్ అజీజ్

విశాలాంధ్రబ్యూరో-నెల్లూరు : నగరంలోని నారాయణ మెడికల్ కాలేజ్ నందు నెల్లూరు పార్లమెంట్ టీడీపీఅధ్యక్షులు అబ్దుల్ అజీజ్ 40, 42, 43, 45 డివిజన్ల మహిళా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, సమాజంలో మార్పు రావాలంటే అత్యధిక శాతం మహిళలతోనే సాధ్యమవుతుందని, మార్పులో కీలక పాత్ర మహిళలదేనని అన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, జాఫర్ షరీఫ్, పుట్టా అజయ్, జాఫర్ మొహిద్దిన్ పాల్గొన్నారు.

నెల్లూరు కవికి ఆస్ట్రేలియా కవి ప్రశంసలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరుకు చెందిన సుప్రసిద్ధ భారతీయ ఆంగ్ల కవి మైదవోలువెంకటశేష సత్యనారాయణ 'మహతి' కలం పేరుతో రచించిన తాజా ఆంగ్ల చందోబద్ధ కవితా సంపుటి "రైమ్, రిథం అండ్ ఇమేజరీ" పుస్తకాన్ని ఆస్ట్రేలియాకు చెందిన ఫ్రీఎక్స్ప్రెషన్ అనే పత్రిక సంపాదకులు 90 ఏళ్ల వయసుకల సీనియర్ కవి పీటర్ ఎఫ్ బ్రైట్ ఈ విధంగా సమీక్ష చేసి అభినందించారు."భారత దేశానికి చెందిన ఈ కవి విభిన్న విషయాలపై అనేక ఆంగ్ల కవితా రీతులను తన కవిత్వంలో ఉపయోగించారు . 'పక్షులు' అనే తన కవితలో సూపర్ మ్యాన్ లా ఎగిరే ప్రయత్నం చేశారు. పైకి హాస్యాస్పదంగా కనిపించే ఈ కవితలో ఆధ్యాత్మికత తొంగి చూస్తుంది. మరో కవితలో ప్రాణాయామం, వేద విలువలను శ్వాసించడం అంటారు. "టెల్ హిమ్" అనే కవితలో తన కర్మను అనుభవించక తప్పదనే భావన తెలియజేస్తారు. మహతి తన లోతైన భావాలు వ్యక్తీకరించడానికి చాలా శక్తివంతమైన పదాలు ఉపయోగిస్తారు. ఈ కవితలు చదవి అర్థం చేసుకోడానికి ఎక్కువ సమయం తీసుకున్నా చివరకు తృప్తిగా ఉంటుంది. చివర ఇచ్చిన వివిధ కవితా రూపాల వివరణ కవితలను మెరిపిస్తుంది. చివరి కవిత, చివరి చరణంలో రాసినట్లు ఇది 'ఇసుకపైని బంగారం పొడి'. అంటూ గొప్పగా ప్రశంసించారు."మహతి పేరుతో వీరు ఇప్పటికే 12 ఆంగ్ల కవితా పుస్తకాలు వెలువరించి అంతర్జాతీయ ఖ్యాతి గడించారు. ఎడిటర్స్ ఛాయస్ లాంటి ఎన్నో పురస్కారాలు అందుకుని ఉన్నారు. ఈ సందర్భంగా మహతిని కవులు డా పెరుగు రామకృష్ణ, రాజేంద్ర సింగ్ , సతీష్ పాల్ అభినందించారు.

క్యాలండర్ ఆవిష్కరించిన నేదురుమల్లి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి 2024 నూత న సంవత్సర క్యాలెండర్ ను ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహక కార్య దర్శి కె.జనార్ధన రెడ్డి,ప్రదానం అర్చకులు సీతారామయ్య స్వామి అర్చకులు శశిస్వామి, నాగ రాజుస్వామి, స్వాములతో గురువారం రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దెలమడు గు సెంటర్లోని తెలుగు గంగగెస్ట్ హౌస్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల సీనియర్ వైఎస్ఆర్ నాయకులు ఎఎంసి మాజీ చెర్మన్ పాపకన్ను మధుసూధన రెడ్డి, వ్యవసాయ మండలి చెర్మన్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,రాపూరు మండల వైఎస్ఆ ర్సీపి సీనియర్ నాయకులు శ్రీకి రెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, మండల వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచల రెడ్డి,నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

లాయర్ ముసుగులో దుర్మార్గానికి పాల్పడుతున్నారు

విశాలాంధ్ర-నెల్లూరు : నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరు గ్రామం గ్రామానికి చెందినటువంటి గంప సుధీర్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా కాకి రాంబాబు వాళ్ళ ఫ్యామిలీని అన్యాయంగా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నాడు బుధవారం ఇంటి పక్కనే ఉన్నటువంటి రాయి కోసం జరిగిన గొడవలో రాంబాబు అమ్మ కాకి లక్ష్మమ్మ (65) గంప సుధీర్ వాళ్ళ అక్క గంప ప్రసన్న కొట్టడం జరిగింది. ఈ గొడవలో గాయపడినటువంటి కాకి లక్ష్మమ్మను నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. ఈ చేర్పించిన క్రమంలో ఇంటి వద్ద గంప సుధీర్ వాళ్ళ అన్న తో కలిసి రాంబాబు అక్క అయినటువంటి వెండి శైలజా(45)ను రక్తం వచ్చేలా గాయ పరిచారు గాయపడినటువంటి లక్ష్మమ్మ శైలజ ఇద్దరూ చికిత్స అనంతరం నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించారు పోలీసులు విచారణ జరుపుతున్నారు గంప సుదీర్ అనే వ్యక్తి ఇదివరకే రాంబాబువాళ్ళ అక్క వెండి శైలజ మీదకు కత్తులతో దాడి చేయడానికి ప్రయత్నించగాఅప్పుడు వెండి శైలజ పోలీసులు ఆశ్రయించడం జరిగింది. ఎలాగైనా న్యాయం జరిపించాలని పోలీసులు కోరుతున్నారు.

ఆదివారం పోతురాజు స్వామి గుడి వద్ద నెల పొంగళ్ళు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని పోతురాజు స్వామి వారి గుడి వద్ద నెల పొంగళ్ళు కార్యక్రమం జరుగుతుందని గ్రామ దేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటలకు ముత్తరాశి పాలెం ఆచార దేవర ఇంటి వద్ద మొదలై పోతురాజు స్వామి గుడి వద్ద పొంగళ్ళు చెల్లించాలన్నారు. ఆచారవంతులకు ధీను బండారు కార్యక్రమం నిర్వహించెదరని అన్నారు. ఇటీవల నాగవాస శిలల పునఃప్రతిష్ఠా జరిగి నందున నెల పొంగళ్ళు కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. కావున పోతురాజు స్వామి వారి ఆచారవంతులు, భక్తులు పాల్గొన వలసినదిగా కోరారు.

భూ వివాదంలో రెండుకు చేరిన మృతుల సంఖ్య

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని భీమవరం పంచాయతీలోని వడ్డీపాలెం లో గురువారం పొలం విషయంలో జరిగిన ఘర్షణలో మృతుల సంఖ్య శుక్రవారానికి రెండు కు చేరింది. పొలం విషయంలో జరిగిన వివాదం తీవ్ర ఘర్షణకు దారి తీయడంతో రఘురామిరెడ్డి వ్యవసాయ గేజిల్ ట్రాక్టర్‌తో రామ రత్నారెడ్డిని తొక్కించడంతో తీవ్ర గాయాలపాలవ్వడంతో అతన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయిన విషయం తెలిసిందే.ఈ ఘటనకు సంబంధించి మరో మృతదేహం శుక్రవారం లభ్యమవడం కలకలం రేగింది. ఘటన జరిగిన 24 గంటలు గడిచిన తరువాత అదే ట్రాక్టర్ కింద పడి మూలి శ్రీనివాసులు రెడ్డి మృతదేహం లభ్యం అయింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేసి గాలింపు చర్యలు చేపట్టి ఉంటే నిన్ననే ఈ మృతదేహం కూడా లభ్యమయ్యేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఘటన రెవెన్యూ సిబ్బంది సమక్షంలో జరిగినప్పటికీ రెవెన్యూ సిబ్బంది అక్కడ నుండి పత్తా లేకుండా పోవడం గమనార్హం. పొలానికి సంబంధించిన వివాదం ఉండడంతో గొడవలు జరిగే అవకాశం ఉందని రెవిన్యూ సిబ్బందికి తెలిసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ముస్లిం యువత రాజకీయాల్లో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎస్‌డిపిఐ ఆకాంక్ష

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా ముస్లిం యువత రాణించాలని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కందుకూరు నియోజకవర్గం ప్రెసిడెంట్ షేక్ ముజీబ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. సామాజిక ఆర్థిక సాంస్కృతిక రంగాలలో రాణిస్తూనే రాజకీయాలు అవగాహన చేసుకోవాలన్నారు ఈమధ్య వైయస్సార్ సిపి పార్టీ తరఫున యువజన విభాగం జిల్లా సెక్రటరీగా ఎన్నికైన షేక్ మహబూబ్ బాషాకు అభినందనలు తెలియజేశారు. మరింత ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరుకుంటూ దుశ్శాలువను కప్పి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం షేక్ రసూల్, షేక్ సలీం, షేక్ మాబాబ్ బాషా, షేక్ మునాఫ్, షేక్ జాహిద్, షేక్ 1మసూద్, షేక్ రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు భాష్యం విద్యార్థినికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కూచిపూడి నాట్య కళాకారుల నృత్య ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు నమోదులో నెల్లూరు కళాకారి చిన్నారి భోగిరెడ్డి ధానికరెడ్డి చోటు దక్కించుకుంది. గిన్నిస్ రికార్డులో చోటు సాధించడమే లక్ష్యం గా భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 24న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో అత్యంత భారీ స్థాయిలో 7200 మంది కళాకారులచే కూచిపూడి నృత్య మహా ప్రదర్శన నిర్వహించారు. నెల్లూరు భాష్యం స్కూల్లో చదువు తున్న 5వ తరగతి విద్యార్థిని బి ధానిక రెడ్డి,శ్రీ మేధా నృత్య అకాడమీ ప్రసన్న వద్ద కూచిపూడి శిక్షణ పొందారు. భారత్ ఆర్ట్ అకాడమీ పిలుపు మేరకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కోసం చేపట్టిన నృత్య మహా ప్రదర్శనలో పాల్గొని తమ ప్రతిభా పాటవాలను చాటి రికార్డుల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్ర మానికి మం త్రులు సీతక్క జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ మహా ప్రదర్శనకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో బి.ధానిక రెడ్డికి చోటు కల్పిస్తున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు. ఉత్తమ ప్రతిభతో రికార్డులో చోటు దక్కించు కున్న విద్యార్థిని భాష్యం అధినేత రామకృష్ణ, జెడ్ఈఓ లక్ష్మణ్ రావు ,ప్రిన్సిపాల్ వై ఉదయ్ కుమార్ ,ప్రధానోపాధ్యాయురాలు సుగ్రిజ ప్రత్యేకంగా అభినందించారు.

కరటంపాడుకు చేరిన అయోధ్య శ్రీరాముని అక్షింతలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : జనవరి 22వ తేదీ అయోధ్యలో ప్రతిష్ట కానున్న హిందువుల చిరకాల కోరిక అయోధ్య శ్రీరామ మందిరం నుంచి అక్షింత పూజలు అనంతరం దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలకు, ప్రతి ఇంటికి పంపించడంలో భాగంగా గురువారం రాత్రి అయోధ్య నుండి అక్షంతలు కరటంపాడు గ్రామానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆంజనేయస్వామి విగ్రహం నుండి రాములవారి గుడి వరకు రామకీర్తనలతో ఘన స్వాగతం పలికారు, జై శ్రీరామ్ నినాదాలతో బాణాసంచా నడుమ అక్షింతలను రాములవారి దేవాలయంకి చేర్చారు.

విరోధులకి కూడా మంచి చేయడమే నా స్వభావం:ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 1వ డివిజన్ నారాయణరెడ్డిపేటలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారంనెల్లూరు పార్లమెంట్ సభ్యులుఆదాల ప్రభాకర్ రెడ్డి దేవస్థానం అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి రాజగోపురం, శిఖరకలశ ప్రతిష్ఠలను ప్రారంభించారు. అదేవిధంగా నారాయణరెడ్డిపేట గ్రామంలో రూ. 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ఎంపీ ఆదాల ప్రారంభించారు. అనంతరం నారాయణరెడ్డిపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆదాల మాట్లాడుతూ తనకు ప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రజలకు మంచి చేయడం మాత్రమే తెలుసునని చెప్పారు. విరోధులకైన మంచి చేయడం తప్పా చెడు తలపెట్టడానికి తాను చాలా దూరంగా ఉంటానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. అద్భుతమైన రీతిలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానమును నిర్మించిన గ్రామ నాయకులను, సహకరించిన గ్రామస్తులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారని ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నారాయణరెడ్డిపేట గ్రామంతో తనకు చిన్ననాటి నుండి సత్సంబంధాలున్నాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, వాల్మీకి లక్ష్మీ నరసారెడ్డి, లేబూరు పరమేశ్వరరెడ్డి, ఏయంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్ వాల్మీకి సుధాకర్ రెడ్డి, నాపా సుబ్బారావు, హరి యాదవ్, మౌలాలి, నాగ శ్రీనివాసులు రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నూనె మల్లిఖర్జున్ యాదవ్, సయ్యద్ మొబినా, జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు సీహెచ్ హరిబాబు యాదవ్, వేలూరు శివసునీల్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, పొట్లూరు జయవర్ధన్, సీహెచ్ సూరిబాబు, కొండేటి నరసింహారావు, మైపాడు అల్లాబక్షు, వై. శ్రీనివాలురెడ్డి, పఠాన్ అస్లాం, నారాయణ రెడ్డి పేట గ్రామ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను నిశితంగా పరిశీలించి అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఈఆర్ఓలను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో 2024 ఓటర్ల జాబితా తయారీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల అధికారులందరూ తమ పరిధిలోని సెక్టార్ ఆఫీసర్లతో కలిసి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలోని రాంపులు, తాగునీటి వసతి, విద్యుత్, మరుగుదొడ్లు మొదలైన కనీస సౌకర్యాల వివరాలను ఈఆర్వో యాప్ లో నమోదు చేయాలని సూచించారు. జనవరి 4లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో లేని సౌకర్యాల లోటుపాట్లు గుర్తించి వెంటనే మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే ఫార్మేట్లో పోలింగ్ కేంద్రాల నెంబర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల నెంబర్లను ముద్రించాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకుని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని చెప్పారు.ఓటరు జాబితా తయారీకి సంబంధించి పెండింగ్లో ఉన్న అన్ని దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వికాస్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, డిఆర్ఓ లవన్న, ఈ ఆర్వోలు బాపిరెడ్డి,చిన్నఓబులేసు, ప్రేమ్ కుమార్, శీనా నాయక్, మాలోల, మధులత తదితరులు పాల్గొన్నారు.

భూహక్కుల చట్టం రద్దు చేయాలి:ఏపి రైతు సంఘం

విశాలాంధ్ర - కావలి : స్థిరాస్తుల వివాదాలు పరిష్కరించే సివిల్ కోర్టులను తప్పించి రెవిన్యూ ట్రిబ్యునళ్లకు అధికారాలు కట్టబెట్టే భూహక్కుల చట్టం రద్దు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ అధికార పార్టీ ఆదేశాల ప్రకారం నిర్ణయాలు తీసుకోనే రెవిన్యూ అధికారులు, ఇతర యంత్రాంగం ప్రజల అస్తులకు హక్కులను నిర్ణయిస్తారని, నిర్ణయించిన హక్కులను టైటిల్ రిజిస్టర్లో నమోదు చేస్తారని, భూహక్కుదారులకు శాశ్వతంగా హక్కును కల్పిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన శాశ్వత భూహక్కుల చట్టం 27/2023 ల్యాండ్ టైటిల్ యాక్ట్ 27/2023 ద్వారా చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రెవిన్యూ అధికారులు చేసిన, చేస్తున్న తప్పులు, తప్పుడు రికార్డులలో చిన్న సన్నకారు రైతులు వారి భూహక్కులను కోల్పోతూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. మళ్లీ అదే అధికారులు ప్రజల భూములకు శాశ్వత హక్కులను కల్పించడానికి చట్టం ద్వారా అధికారాలను కల్పించటం, అదే ఫైనల్ కావటం, దేనికి చిహ్నం అన్నారు. చిన్న సన్నకారు రైతులు, దళితుల భూములను కబ్జా చేయడానికి భూహక్కుల చట్టం 27/2023 పనికొస్తుందని, వారికి మేలు చేసే విధంగా ఉందన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే ఇప్పటి వరకు భూములకు ఉన్న 30 రకాల రికార్డులు, పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్, అడంగల్, 1బి లాంటివి రద్దు అవుతాయన్నారు. శాశ్వత భూహక్కులను కోల్పోతారన్నారు. చిన్న సన్నకారు రైతుల భూములు అన్నీ భూస్వాముల చేతుల్లో వెళ్ళిపోయి రాచరికపాలన వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజల అస్తులకు భద్రత లేని భూహక్కుల చట్టం రద్దు చెయ్యాలని కోరారు.

లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటి డిఎంహెచ్వో

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మండలంలోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బలిజ పాలెం లో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యం. ప్రియంవద క్షేత్రస్థాయిలో జరిగే లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ సర్వే కార్యక్రమం ను పరిశీలించారు. ఆశా కార్యకర్తలు సర్వే చేసిన కొన్ని ఇళ్లను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క ఆశా కార్యకర్త గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చర్మంపై స్పర్శ లేని మచ్చలను, చెవులపై, వీపుపై , స్పర్శ నొప్పిలేని బొడిపెలు ఉన్నవారిని గుర్తించాలని కొత్త అనుమానితుల గల వారి వివరాలను వెంటనే ఆరోగ్య కార్యకర్తలు సంబంధిత సెక్టార్ సూపర్వైజర్లకు తెలియజేయాలని సూచించారు. ఒకవేళ ఇంటిలో ఎవరైనా లేనివారిని తిరిగి మరుసటి రోజు వారిని పరీక్షించాలని ఆశా కార్యకర్తలకు తెలిపారు .ఈ కార్యక్రమం జనవరి నెల 12వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో డాక్టర్ సి హెచ్ రాకేష్ , యంపిహెచ్ఇఒ షేక్ ఆరిఫుల్లా, హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు, ఏఎల్ హెచ్‌పి జ్యోతి, ఏఎన్ఎం గీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.